

## సదస్సుకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదగిరిగుట్టలో జరగనున్న రాష్ట్ర సదస్సుకు మిర్యాల గూడలోని ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆదివారం తరలి వెళ్లారు.

వివరాలు 2లో



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 28 సెప్టెంబర్ 2026 పేజీలు:13



# స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

**- పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది**
**- గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు**

**పాలకవీడు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**
పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లో రాష్ట్ర భారీ నీటిపారుదల,ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు.

మిగతా 2 లో






# దసరా ఉత్సవాలకు శ్రీకారం... భూమి పూజతో ప్రారంభం..!

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రత్యేక పూజలు, ధ్వజారోహణ**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**
మిర్యాలగూడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రానున్న తెలంగాణ అతి పెద్ద పండుగ దసరా ఉత్సవాలకు ఆదివారం పట్టణంలోని స్థానిక ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో అంకురార్పణ చేశారు. భూమి పూజ, ద్వజారోహణ కార్యక్రమంను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుదా బాలకృష్ణ చేతులమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

మిగతా 2 లో



# స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

మొదటిపేజీ తరువాయి

దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు








కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడుమండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ, రైస్ మిల్లర్లు అక్రమాలకు ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85% మంది జనాభా కు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్నగర్ లో అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి రెండు మన జిల్లా నుండి ప్రారంభించుకోవటం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో , పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మాజీ జడ్ పి టి సి మోతిలాల్ మాజీ ఎమ్ పి పి గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,సప్పిడి నాగిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లం కొండ నరసింహారావు,నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, తహసిల్దార్ సైదులు, వాజిద్,స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు శ్రీకారం... భూమి పూజతో ప్రారంభం..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు గత 28 సంవత్సరాలనుండి విజయదశమి పండుగను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. జమ్మిపూజ, రావణాసుర దహనం, ప్రత్యేక ఆకర్షణగా క్రాకర్స్ షో నిర్వహించి పట్టణ ప్రజలకు హిందూ ధర్మాన్ని,స్నేహభావాన్ని కుల మతాలకు అతీతంగా, పట్టణ ప్రముఖుల ఆశీస్సులతో, వారి సహకారంతో చేస్తున్నామన్నారు. ఈసారి జరిగే పండుగ మహోత్సవాలలో పట్టణ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్యామ్, మిలర్స్ అసోసియేషన్ కోశాధికారి గందే రాము, మర్ల శ్రీధర్, గుండా నాగరాజు,ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల అభి,చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గాయం ఉపేందర్, స్కైలాబ్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి,చందోలు నాగభూషణం, కౌన్సిలర్ లక్ష్మనా చారి, వెలుగు ఇందిరా నాగరాజు, మణి,రమేష్, కోడిరెక్క ఇంద్రకుమార్,దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# సదస్సుకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా ఉద్యమకారుల ఫోరం నాయకుడు మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర సదస్సులో ఉద్యమ కారుల సమస్యలపై చర్చించి తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిన, ఆత్మహత్యలు చేసుకున్న, జైలు పాలైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకార్ల ఫోరం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, గదగోని మహేష్, మహమూద్, నాగరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరం

**నల్లగొండ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్: ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరం నకిరేకల్: ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు తలెత్తడం ప్రజాస్వామ్యానికి ఆందోళనకరమని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల జాబితా తయారీకి సంబంధించిన సాంకేతిక వ్యవస్థ అధికారుల నిర్ణయాలను అమలు చేయలేని పరిస్థితి ఏర్పడితే దానికి బాధ్యత ఎవరిదో ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లకు సంబంధించిన సాంకేతిక సమస్యను ఆయన ప్రస్తావిస్తూ.. ఇది కేవలం 97 మంది ఓటర్ల సమస్యగా చూడకూడదని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ఇదిలా ఉండగా, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో ఎన్నికల జాబితా నిర్వహణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఫారం-6 మార్పులు, ఓటర్ల సమాచార వ్యవస్థ కేంద్రీకరణ తదితర అంశాలపై కనీసం 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్



పరిశోధనాత్మక కథనం పేర్కొందని దైద రవీందర్ తెలిపారు.ఈ అంశాలపై ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో ప్రజలకు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గోవాలో 97 మంది ఓటర్ల వ్యవహారంపై పూర్తి వివరాలను వెల్లడించాలని, ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతిక సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అలాగే ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలపై స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని కోరారు. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని దైద



రవీందర్ తెలిపారు.ఓటు హక్కు కేవలం ఒక ఓటు కాదని, అది రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాపై తలెత్తుతున్న ప్రతి ప్రశ్నకు ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం ఇవ్వాలని అన్నారు.కాగా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలపై ఎన్నికల సంఘం స్పందిస్తూ.. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సహా తమ నిర్ణయాలన్నీ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతోనే ఏకగ్రీవంగా జరిగాయని స్పష్టం చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

## చివరి వరకు తెలంగాణ కోసం పోరాడిన యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**

తొలి,మలి దశ ఉద్యమాలలో చివరి వరకు పోరాడిన యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ 111వ,జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాగర్ రోడ్డులోని కొండ లక్ష్మణ్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ తో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం తొలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఆయన పదవిని త్యాగం చేసిన మహా మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఉద్యమకారుడిగా బడుగు బలహీన వర్గాల కోసం హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన బాపూజీ అడుగుజాడల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్,పద్మశాలి సంఘం నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## నూతన వ్యాపారాలతోనే స్థానిక యువతకు ఉపాధి

### -ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి

**హాలియా, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

పట్టణాల్లో నూతన వ్యాపార సంస్థలు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని నల్లగొండ జిల్లా





శాసనమండలి సభ్యులు ఎం.సి. కోటిరెడ్డి అన్నారు.హాలియా పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'విస్తార గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్'ను ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి మాట్లాడుతూ... హాలియా వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వినియోగదారులకు శుచి, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ నిర్వాహకులు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు పలువురికి జీవనోపాధి లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానులకు, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, హాలియా మాజీ పట్టణాధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,పెద్దగూడెం మాజీ సర్పంచ్ మల్ రెడ్డి మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదూరి వెంకట్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు సైదాచారి,చిట్టిపోలు శ్రీనివాస్, పిల్లి వెంకట్ యాదవ్,మాజీ ఎంపీటీసీ గుండెబోయిన అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి పార్థివదేహానికి పూలమాలలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామ సర్పంచ్ ఎస్ రెడ్డి మంజుల మామ ఎస్ రెడ్డి కృష్ణారెడ్డి ఆదివారం మరణించగా వారి పార్థివ దేహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మైదం రంగయ్య తదితరులు ఉన్నారు.



# స్వాతంత్రసమరయోధుడుతెలంగాణ పోరాట వీరుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

## - సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్



**నార్కట్ పల్లి , సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నాడు పద్మశాలి టౌన్ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ....తెల్ల దొరల చెర నుండి భరతమాత విముక్తి కోసం.. నిజాం రజాకార్ల దురాగతాల నుంచి తెలంగాణ తల్లి విమోచన కోసం అలుపెరుగని పోరాటం చేసి సర్వం ద్వారా పోసిన తెలంగాణ ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం..ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకత్వం...తెలంగాణ ఆత్మగౌరవం కోసం తన జీవితం అర్పించిన మహనీయ "నేత"...మూడు దశల తెలంగాణ ఉద్యమాల్లోనూ కీలకపాత్ర పోషించిన దృఢ సంకల్పం గల పోరాట "నేత"దేశసేవకు అంకితమైన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు...ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి" సంధర్భంగా వారికి ఘన నివాళులు అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో శ్యామల చంద్రమౌళి నేత,భేటీవెంకన్న నేత, పిల్లలమర్రి శ్రీహరి నేత, గర్దాసు కేశవులు నేత, మిరియాల నగేష్ నేత, చలమల్ల దశరథ నేత, కోడి యాదగిరి నేత, పిరికిపండ్ల స్వామి నేత, రాపోలు రవి నేత,గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ మేడబోయిన శ్రీనివాస్, రాసి రాంరెడ్డి, భాశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

**భువనగిరి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ఉద్యమ వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ,111వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని బంజారాహిల్స్ 31వ వార్డులో జయంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్య క్రమానికి బానోత్ సంతోష్ నాయక్అధ్యక్షత వహించారు.31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం,షఫీక్ అహ్మద్ వార్డు పెద్దలు,ప్రజా ప్రతినిధులు,యువత మరియు,స్థానిక ప్రజలు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కుల కోసం,తెలంగాణ కోసం చేసిన పోరాటం చిరస్మ రణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవ,పోరాట స్ఫూర్తి మరియు త్యాగాలు నేటి తరానికి,ముఖ్యంగా యువతకు ఆదర్శప్రా యమని అన్నారు.ఈ కార్యక్రమం డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఈ కార్యక్రమంలో యాదగిరి మల్లయ్య కొండల్ రెడ్డి బాలు రాజేశ్వర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాంత్ కుటుంబానికి తోటి డ్రైవర్ల ఆర్థిక సహాయం

**పాలకవీడు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

నేరేడుచర్లకు చెందిన స్కూల్ బస్ డ్రైవర్,పాలకవీడు మండలం లోనీ, బొత్తులపాలెం గ్రామ నివాసి వడ్డే శ్రీకాంత్ ఇటీవల అకాల మరణం చెందడం తీరని లోటును మిగిల్చింది. ఆయన హఠాన్మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచేందుకు తోటి స్కూల్ బస్ డ్రైవర్లు గొప్ప మనసు చాటుకున్నారు.ఆపదలో ఉన్న సహచరుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఐకమత్యంతో తోటి డ్రైవర్లందరూ ఒక్కటయ్యారు. తమ వంతుగా సేకరించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారం శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా తోటి డ్రైవర్లు మాట్లాడుతూ... "శ్రీకాంత్ మృతి మాకు తీరని లోటు. కష్టకాలంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం మా ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నాం. కేవలం ఈరోజే కాకుండా, భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాం" అని భావోద్వేగంతో తెలిపారు.కష్టసమయంలో తోటి ఉద్యోగి కుటుంబానికి కొండంత అండగా నిలిచి, భవిష్యత్తుకు భరోసానిచ్చిన డ్రైవర్ల ఉదారతను, మానవత్వాన్ని పలువురు స్థానికులు హృదయపూర్వకంగా అభినందించారు.



# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**


బ్రాహ్మణ వెల్లంల పద్మశాలి భవనంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బాపూజీ జయంతిని ఉద్దేశించి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చెరుపల్లి రఘుపతి మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని వదులుకోన్న గొప్ప వ్యక్తి బాపూజీ అని తొలిదశ ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన బాపూజీ గారు తన ఇంటిని సైతం ఉద్యమ కేంద్రానికి ఇవ్వడం ఆయన ఉదారత్వానికి నిదర్శనమని సహకార సంఘాలు నెలకొల్పి చేనేత మరియు చేతి వృత్తుల కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అయన అన్నారు. ఈ కార్య క్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు చెరుపెల్లి రఘుపతి కార్యదర్శులు మిర్యాల నరసింహ,ఈపూరి రామయ్య, ఉపాధ్యక్షులు ఈపూరి వెంకటేశ్వర్లు, జెల్ల రమేష్,రచ్చ వేణుమూర్తి, బావండ్ల లక్ష్మి నర్సమ్మ,మిర్యాల గోవర్ధన్, కోడి భావనారుషి, చెరుపల్లి విజయ్, గంజి వెంకటేశ్వర్లు,చెరుపల్లి వెంకటేశ్వర్లు, గోడిశాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ వెల్లంలలో 'ఆసరా' సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణకు ఘన సన్మానం

**నార్కట్‌పల్లి (ప్రజా జ్యోతి):**

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో 'ఫేమస్ యూత్' సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ లిలిమేడి హరికృష్ణలికు చిరు సన్మానం నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, సమాజంలో 'ఆసరా' సంస్థ ద్వారా హరికృష్ణ అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫేమస్ యూత్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణమాట్లాడుతూ...యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా, సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమని అన్నారు. యువత అంతా ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి, సామాజిక సేవకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. తనను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించిన 'ఫేమస్ యూత్' సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 'ఫేమస్ యూత్' ప్రతినిధులు, సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# చిన్నారి చికిత్సకు రూ.లక్ష ఆర్థిక సాయం.. మానవత్వం చాటిన మాలోతు బిచ్చు నాయక్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి):**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి సిగ్నేత కుటుంబానికి బాపన్ భాయ్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన మాలోతు బిచ్చు నాయక్ ఆదివారం రూ.1,00,000 ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన కుంచం కళ్యాణ్ కుమార్తె సిగ్నేత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదంలో చిన్నారి తల, చెవికి తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యులు చికిత్సకు సుమారు రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం.ఈ విషయం తెలుసుకున్న మాలోతు బిచ్చు నాయక్ చిన్నారి కుటుంబాన్ని పరామర్శించి, చికిత్సకు తనవంతు సహాయంగా రూ.1,00,000 అందించారు. చిన్నారి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆపదలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన మాలోతు బిచ్చు నాయక్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## – పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం
## – రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

పేదలకు కడుపునిండా అన్నం అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిస్తోందని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్‌లో నేరేడుచర్ల,గరిడేపల్లి,పాలకవీడు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం అందిస్తున్న పథకం దేశంలోనే వినూత్నమైనదని అన్నారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు,ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో సుమారు 85 శాతం జనాభాకు ఆహార భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల మంజూరు జరగలేదని మంత్రి పేర్కొన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,06,28,092 రేషన్ కార్డులు ఉండగా, 3,42,57,109 మంది ఆహార భద్రత పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారని వివరించారు.సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 1,08,011 రేషన్ కార్డులు ఉండగా.. గరిడేపల్లి మండలంలో 20,258, పాలకవీడు మండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14,035 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.






### అర్హులందరికీ కార్డులు అందిస్తాం: కలెక్టర్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను జిల్లాలో ప్రారంభించడం సంతోషకరమన్నారు.అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి కొత్త కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే.నరసింహ,హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు,నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్లు సైదులు, వాజిద్, స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ దిగుమతి సుంకం తగ్గింపును వెనక్కి తీసుకోవాలి

## - రైతులకు నష్టం కలిగించే నిర్ణయాలను కేంద్రం ఉపసంహరించుకోవాలి
## - సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడం వల్ల దేశీయంగా పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి అన్నారు.దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు.దిగుమతి సుంకాన్ని 5.5 శాతానికి తగ్గించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి కోరిన మేరకు దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 44 శాతానికి పెంచుతారని రైతులు ఆశించగా,అందుకు భిన్నంగా సుంకాన్ని కేవలం 11 శాతానికి పరిమితం చేయడం వల్ల దేశీయ పామ్ ఆయిల్ రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి,రైతులకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.రైతుల పక్షాన ఎలాంటి ఉద్యమాలకు పిలుపునిచ్చినా పామ్ ఆయిల్ రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### బోనస్‌తో నష్టాన్ని భర్తీ చేయాలి

కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని మార్చుకోని పక్షంలో,ఆ ప్రభావంతో పామ్ ఆయిల్ గెలల ధరలు తగ్గితే రైతులకు కలిగే నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో భర్తీ చేయాలని సదాశివరెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మినిమం గ్యారంటీ ప్రైస్ రూ.25,000కు అనుగుణంగా రైతులకు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వరి పంటకు ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్ సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో,రైతులకు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే ఆ ప్రయత్నాలకు సార్ధకత చేకూరుతుందని అన్నారు.పామ్ ఆయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహానికి అనుగుణంగా రైతులకు ధరల భరోసా కల్పించాలని కోరారు.రైతుల ప్రయోజనాలను కాపాడుతూ గిట్టుబాటు ధర అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి కోరారు.



# డీజే మోతకు పోలీసుల బ్రేక్

## పెదవీడులో డీజే సీజ్. నిర్వాహకులపై కేసు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):** గణేశ్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక శబ్దాలతో డీజే వినియోగించడంతో పాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై మట్టంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.మట్టంపల్లి మండలం పెదవీడు గ్రామంలో డీజే వినియోగం,బాణసంచా కాల్చడంపై ఫిర్యాదులు అందడంతో పోలీసులు అక్కడికి చేరుకుని నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.అయినప్పటికీ డీజే వినియోగం కొనసాగించడంతో పరికరాలను సీజ్ చేసి,సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమందరాజు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలిగించే అధిక శబ్దాల నియంత్రణకు పోలీస్ శాఖ నిబంధనలు అమలు చేస్తోందన్నారు.ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు ముందుగానే నిబంధనలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.తెలంగాణలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా శోభాయాత్రలు,నిమజ్జన కార్యక్రమాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని పోలీస్ శాఖ సూచనలు జారీ చేసిన సందర్భాలు ఉన్నాయి.పెదవీడులో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డీజే వినియోగాన్ని నిలిపివేయాలని, పోలీస్ శాఖ సూచనలు పాటించాలని స్పష్టం చేసినప్పటికీ కొంతమంది వాటిని పట్టించుకోకుండా అధిక శబ్దాలతో డీజేను కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు. అంతే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు పేర్కొన్నారు.

### చట్టపరమైన చర్యలు

నిబంధనల ఉల్లంఘన,అధిక శబ్దాలతో ప్రజలకు అసౌకర్యం కలిగించడం,పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం తదితర అంశాలపై బీఎన్ఎస్, శబ్ద కాలుష్య నియంత్రణకు సంబంధించిన నిబంధనలు, స్థానికంగా అమల్లో ఉన్న పోలీసు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.శబ్దం వల్ల ప్రజలకు ఇబ్బంది లేదా ప్రమాదం కలిగే పరిస్థితుల్లో దానిని నియంత్రించేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసే చట్టపరమైన అధికారం ఉంది.పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన డీజే పరికరాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.ఎఫ్ ఐ ఆర్ లో నమోదైన నిర్దిష్ట సెక్షన్లే తుది చట్టపరమైన ఆధారం అవుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

### ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

గణేశ్ ఉత్సవాలు,శోభాయాత్రలు,నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ చరమందరాజు కోరారు.ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దాలతో



డీజేలు వినియోగించడం,నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా కాల్చడం,పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉత్సవ కమిటీలు,ప్రజలు పోలీస్ శాఖ సూచనలు,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పరస్పర సహకారంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

---

# డివిజన్ స్థాయి కబడ్డీ లో తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల జట్టు ప్రథమ స్థానం

- జిల్లా స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక
- అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతనకల్ మండల పరిధిలోని వెంకేపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గస్థాయి కబడ్డీ టోర్నమెంట్ 2026 అండర్17 కబడ్డీ పోటీల్లో తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల జట్టు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన తుంగతుర్తి జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో తుంగతుర్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి అండర్17 కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.
జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మరింతగా కృషి చేసి పాఠశాలకు, తుంగతుర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.“క్రీడల్లో విజయం సాధిస్తూ జిల్లా స్థాయిలోనూ సత్తా చాటాలి” అని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



---

# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు,స్ఫూర్తి చిరస్మరణీయం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించారని ఆయన త్యాగాలు పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం హాలియా ప్రధాన కూడలిలో బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రజల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాపూజీ ఆశయాలు ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని గుర్తు చేశారు.ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,చిట్టి ప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, కో–ఆప్షన్ నెంబర్ రషీద్,సర్పంచ్ లు కందుల మదన్మోహన్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి,పాండు నాయక్,నెర్మటి వెంకటరెడ్డి, అలుగుల రమణారెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు,పేర్ల బాలు, నామిని సుధాకర్,గద్దె నాగరాజు, హనుమంతరావు,హరిబాబు, ఎల్లయ్య చారి,గడ్డం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



---

# రాఘవపురంలో ఉచిత వైద్య శిబిరం

**ఆలేరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో కమల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిపి షుగర్ గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరిధి మమత సంతోష్, డాక్టర్ అశోక్ కుమార్, ఆశ ,కార్తీక రావు, శ్రావ్య, మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, ఉపసర్పంచ్ మద్దిల నరేష్, ఎర్ర రజిత ఎర్ర దేవేంద్ర కందుల సత్యనారాయణ తుంగ సుస్మిత మల్లేష్ ప్రదీప్ సాంబరాజు మల్లేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పద్మశాలీల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి

## చేనేత రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: బొట్ల పరమేశ్వర్

**ఆలేరు, సెప్టెంబర్ 27. (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న పద్మశాలి సంఘం భవనంలో ఆదివారం పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు బొట్ల పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పద్మశాలి సామాజిక వర్గ అభివృద్ధి, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొట్ల పరమేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసి, చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు చర్చించుకుంటూ వాటి పరిష్కారానికి సంఘం తరఫున ముందుండాలని సూచించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాపూజీ చేనేత, పద్మశాలి సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం పద్మశాలి సామాజిక వర్గం నుంచి ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నికైన బొట్ల సంపత్, పాసికంటి సంపత్‌లను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమాజానికి సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి ధనంజయ, కోశాధికారి సబ్బుని సుభాష్, సీతా నవీన్, పద్మశాలి కుల పెద్దలు మైలబోయిన వెంకటేష్, ఎనగందల సురేష్, ఎనగందుల నర్సింగరావు, కందగట్ల నరేందర్, ఎనగందుల రమేష్, పాసికంటి



సిద్ధిలింగం, పాసికంటి శ్రీనివాస్, పాసికంటి ఉపేందర్, ఏనుగందుల రవి, కటకం శ్రీనివాస్, డాక్టర్ మైలబోయిన వినోద్, పాసికంటి కృష్ణ తదితర పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకుడు, చేనేత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

**ఆలేరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సంఘం కార్యాలయం మరియు కొండా ప్రాంగణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని, అనంతరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కూడా బాపూజీ తన జీవితాన్ని అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం మంత్రి పదవిని సైతం త్యజించిన గొప్ప త్యాగశీలి అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన వివిధ దశల ఉద్యమాల్లో బాపూజీ చూపిన పట్టుదల, నిబద్ధత, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులు, పద్మశాలి సమాజం మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని దాసి శంకర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సమాజం కోసం బాపూజీ చేసిన త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా చేనేత రంగ అభివృద్ధి, చేనేత




కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వంటి మూడు కీలక దశల్లో ప్రజల కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని చేనేత కార్మికులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ చింత కింది మురళి, హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ వైస్ చైర్మన్ చింతకింది రంగ , సెక్రెటరీ గాడిపెల్లి రమేష్, కోశాధికారి ఎలగందుల ఉమారుషి డైరెక్టర్లు అంకం మల్లేశం, అందె రాములు, మాజీ కార్యదర్శి ఎలగందుల రామారుషి, చేనేత నాయకులు గుజ్జ అశోక్, చింతకింది సత్య నారాయణ, ఎలగందుల శివ, రచ్చ హనుమంతు, రేగోట్టి వెంకటేష్,



గొట్టిపాముల నరసింహులు, చింతకింది సిద్ధులు, రేగోటి వెంకటేష్ ,బిర్రు వెంకటేష్, బేతి సత్యం, చిట్టిమిల్ల కృష్ణ, బేతి వెంకటేష్, చంద్రశేఖర్, భేతి రవి, చింతకింది గిరి ప్రసాద్, ఆంజనేయులు, ఎలాగందుల బాలకృష్ణ, నాగరాజు, గుజ్జ మనోహర్, బింగి శీను, గుజ్జ పాండు, బిరు నాగులు, ఎలగందుల యాదగిరి, గణపురం మధు, చింతకింది వెంకటేశం, చెన్నూరి నాగయ్య, బేతి ఉప్పలయ్య చింతకింది వేణు, బండ లక్ష్మీనారాయణ, అల్లి సత్యనారాయణ రచ్చ లక్ష్మి నారాయణ, బిర్రు చందు, వల్లాల పాండు, చింతకింది కృష్ణారీ, రచ్చహనుమంతు, ఆమ్మృతం సోమయ్య చింతకింది వెంకటయ చింతకింది పెంటయ్య చింతకింద మార్కండయ్య చింతకింది సిదేశ్వర్ గుండ్లశ్రీనివాస్కూడికాలా సత్యనారాయణ పసునూరి యాదగిరి చింతకింది ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలకు డాక్టర్‌ను నియమించాలి

## - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన అంజి నాయక్



**గరిడేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం కల్మలచెరువు ప్రభుత్వ పశువైద్యశాలకు శాశ్వత డాక్టర్‌ను నియమించి, మందులు, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ గిరిజన శక్తి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్ కోరారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. పశువైద్యుడు లేకపోవడంతో రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా డాక్టర్‌ను నియమించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అంజి నాయక్ తెలిపారు.

# ముందస్తు అప్రమత్తతో.. 'గుండె ' పదిలంగా ఉంటుంది..!

## - ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎ. మనోజ్ కుమార్ రెడ్డి

## ఈనెల 29న 'జ్యోతి' హాస్పిటల్లో మెగా కార్డియాక్ వైద్య శిబిరం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**

మారుతున్న ఆధునిక జీవనశైలి తో గుండెపోటు మరణాలు అధికమవుతున్నాయని ముందస్తు అప్రమత్తతో నివారించడం సాధ్యమవుతుందన్నారు. జ్యోతి ఆసుపత్రి కన్సల్టింగ్ డాక్టర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ ఏ.మనోజ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ సరైన వ్యాయామం లేకపోవడం, తీవ్ర ఆందోళనకు గురికావడం, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు తదితర ఆధునిక జీవనశైలి వలన గుండెపోటు పెరిగిపోయి ఆకస్మిక కార్డియాక్ అరెస్టుతో మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. గుండెపోటు ఒక్కసారి తో వచ్చేది కాదని, కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన కొలెస్ట్రాల్, గుండె రంధ్రాలు మూసుకుపోవటం వలన గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గుండెపోటు వచ్చేందుకు ముందే అనేక సంకేతాలు మానవ శరీరం తెలుపుతుందని దానిలో ముఖ్యంగా తీవ్ర అలసట, విపరీతంగా చెమటలు పట్టడం, మెడ భుజం కండరాలు లాగేయడం తదితర సింప్టమ్స్ వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత హృద్రోగ నిపుణులను కలిసి పరీక్షలు చేయించుకొని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

**ఈనెల 29న మెగా కార్డియాక్ వైద్య శిబిరం :-**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ జ్యోతి హాస్పిటల్ 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మరియు ప్రపంచ హార్ట్ డే ను పురస్కరించుకొని మెగా కార్డియాక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ ముప్వ రామారావు తెలిపారు. కార్డియాలజిస్ట్ మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరంలో కేవలం 499 రూపాయలతో ఈసీజీ, టు డి ఈకో, సి.బి.పి, ఆర్ పి ఎస్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 4999 రూపాయలతో యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అది నాతన వైద్య పరికరాలతో అతి తక్కువ ధరలో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డాక్టర్ జీవనజ్యోతి, డాక్టర్ శ్రీహర్ష తదితరులున్నారు.



# అమ్మ జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోవడమే లక్ష్యం...

## - పెండెం సత్యనారాయణ. - 14వ వార్షికోత్సవానికి హాజరైన ,

## ప్రముఖ రచయితలు సుద్దాల అశోక్ తేజ, మిట్టపల్లి సురేందర్

**గుండాల, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి) :**

యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో అమ్మయాది ఫౌండేషన్ 14వ వార్షికోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ప్రముఖ రచయిత జాతియ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ కవి మిట్టపల్లి సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెండెం సత్యనారాయణ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ జీవితాంతం గుర్తుంచుకోవాలని అన్నారు. తల్లి ప్రేమకు ప్రపంచంలో ఏదిసాటి రాదన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని పేర్కొన్నారు ముఖ్యంగా వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించాలన్నారు. తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతను భావితరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. సభాధ్యక్షుడు ప్రముఖ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ అమ్మ అంటే కేవలం బంధం, కాదని ప్రేమ,



త్యాగం, అనురాగం ఆత్మీయతకు ప్రతిరూపమన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ రచయిత మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అమ్మకు సాటి మరొకటి లేదని అమ్మ గొప్పతనాన్ని వివరించారు. వార్షికోత్సవ సభకు హాజరైన ప్రముఖులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివేర గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, బ్రాహ్మణపల్లి



సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్, జీవన సాఫల్య పురస్కార గ్రహీత, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కార గ్రహీత డివిఆర్ శర్మ, ఆత్మీయ అతిథి ఎస్ ఎన్ చారి, మాజీ సర్పంచ్ ముత్యం యాదయ్య, సాహిత్య పురస్కార గ్రహీత గజం ఉమా, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత బండ్ల రాజేశ్వరి, బంధువులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపాలిటీ






## - వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల

**భువనగిరి,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్రం లోని భువనగిరి ఖిల్లా కింద టూరిజం డే సందర్భంగా ఖిల్లా పరిసర ప్రాంతాలలో ఉన్న,చెత్తను మరియు ప్లాస్టిక్ బాటిల్స్ లో ప్లాస్టిక్ కవర్స్ ను మిగతా వేస్ట్ మెటీరియల్ తొలగించడం జరిగింది.అలాగే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపును ప్రారంభించడం జరిగింది.అదే విధంగా ఖిల్లా కింద ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మేమంటోను అంద జేయడం జరిగింది.

# నేడు మిర్యాలగూడ కు మంత్రి ఉత్తమ్ రాక

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 28(నేడు) మిర్యాలగూడ పట్టణానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదివారం ప్రకటనలో వెల్లడించారు. పట్టణంలోని స్థానిక ఎస్వీ గార్డెన్స్ లో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 10:30 గంటలకు మొదలయ్యే ఈ కార్యక్రమం అనంతరం మంత్రి సూర్యపేట జిల్లా కు వెళ్లనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# నకిరేకల్‌లో ఘనంగా వినాయక శోభాయాత్ర ప్రారంభం శోభయాత్రలో పాల్గొన్న దైద రవీందర్

**నల్లగొండ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని తాటికల్లు రోడ్డులో ఆదివారం వినాయకుని దర్శించుకుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వినాయక శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డితో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వినాయక శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా సాగింది.





# ఉద్యమమే ఊపిరిగా జీవించిన స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## - బీసీ,జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):**

ఉద్యమమే ఊపిరిగా జీవించిన స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు నాయకులు అన్నారు. బాపూజీ 111వ, జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక బీసీ భవన్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఆచార్య తన జీవితమంతా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సర్వస్వం ధారపోశాడన్నారు. 96 ఏళ్ల వయసులో మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడిన దేశాలు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లలమర్రి రవికుమార్, పున్న రాములు, రాపోలు సత్యనారాయణ, చేగుండి మురళి యాదవ్, కొంగరి మహేష్, కిరణ్, సతీష్ దయాకర్ యాదగిరి తిరుపతయ్య తదితరులున్నారు.

**బిసి సంఘం ఆధ్వర్యంలో :-**

బీసీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించడం సాగర్ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఔదార్యాన్ని, గొప్పతనాన్ని పలు విధాలుగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, మాలోతు దశరథ నాయక్, ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరి కుంట్ల సుధాకర్, తిరందాసు విష్ణు, నక్క నాగరాజు, ఎండి మహమ్మద్, తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోట గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా అరుణ్ కుమార్ గౌడ్

**నాగారం, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:**

నాగారం మండలం వర్ధమానుకోట గ్రామ గీత కార్మిక పరపతి సహకార సంఘం అధ్యక్షుడిగా బొమ్మగాని అరుణ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నర్సింగ ఎల్లయ్య, కార్యదర్శిగా ఖమ్మంపాటి శేఖర్, సహాయ కార్యదర్శిగా చిలుకూరి యాదగిరి, కోశాధికారిగా బుర్ర శీను ఎన్నికయ్యారు. సంఘ సభ్యులుగా యలమకంటి సతీష్, చిత్తలూరి యాదగిరి, బుర్ర నాగయ్య, చిత్తలూరి ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మిక సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# గరిడేపల్లి సమస్యలు పరిష్కరించాలి

## - మంత్రి ఉత్తమ్‌కు వినతిపత్రం

**నేరేడుచర్ల,సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజలు, యువత,ప్రజా సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్,జై భీమ్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గరిడేపల్లి శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను పునర్నిర్మించి ఆధునిక వసతులతో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రంథాలయం నిర్మాణ పనులు ప్రారంభించాలని, అసంపూర్తిగా ఉన్న స్త్రీ శక్తి భవన్‌ను పూర్తి చేయాలని, అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ భవనాలు, మినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలల్లో తాగునీటి సమస్య ను పరిష్కరించాలని కోరారు. గ్రామంలోని సమస్యల పరిష్కా రానికి ప్రత్యేక నిధులు కేటాయిం చి చొరవ తీసుకోవాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, బచ్చలకూరి నాగార్జున,వట్టెపు మధు,మచ్చ విష్ణు,మచ్చ ఆదాం, ఆలంపల్లి శేఖర్,కొత్తపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# వాయిల సింగారంలో వర్షాలకు ఇల్లు కోల్పోయిన కుటుంబానికి అండగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27**

అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన సంపంగుల నరసింహారావు,జ్యోతి దంపతుల ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయి,ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వెంటనే స్పందించారు.వెంటనే స్థానిక మండల నాయకులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి,తక్షణమే వాయిల సింగారం గ్రామంలోని సంపంగుల నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదల పక్షాన ఉంటుందని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.కూలిపోయిన ఇంటిని పరిశీలించి,ప్రస్తుతం వారు తాత్కాలికంగా నివసిస్తున్న పెంకుటిల్లును చూసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాయిల సింగారం గ్రామంలో జరిగిన ఘటనను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలుసుకుని చలించిపోయారని,సంపంగుల నరసింహారావు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.అంతేకాకుండా రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారం త్వరగా అందేలా చూస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.బాధితులు సంపంగుల నరసింహారావు, జ్యోతి దంపతులు మాట్లాడుతూ, ఇల్లు కూలిపోయినప్పటి నుండి పిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్పందించి తమను పరామర్శించి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారికి, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు,మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి,బానోతు బాబు నాయక్,మాజీ ఎంపీపీ




చుండూరు వెంకటేశ్వర్లు,గద్దె రఘు, ఉప సర్పంచ్ కంటూ రమాదేవి నాగేశ్వరరావు,కంటు వేణు,గుండ్లపల్లి వెంకన్న,పున్నయ్య,గుగులోతు బొజ్యా తదితరులుపాల్గొన్నారు.

---

# దేవరకొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నీరుకంటి శ్రీశైలం మాదిగ

## - గ్రామస్థాయి నుంచి సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలి

## - అక్టోబర్ 7న అమరావతిలో జాతీయ సదస్సు






**దేవరకొండ , సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి) :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా దేవరకొండ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేవరకొండ మండల కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్‌లో నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడిగా నీరుకంటి శ్రీశైలం మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా నాయకుడు పండ్ల గోపి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవరకొండ మండల ఇన్‌చార్జి బొజ్జ చిన్న మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 7న అమరావతిలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను పటిష్టం చేయాలని, గ్రామ



కమిటీల ఏర్పాటు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.అనంతరం దేవరకొండ మండల ఘనూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా నీరుకంటి శ్రీశైలం మాదిగ, అధికార ప్రతినిధిగా నల్ల రాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా పులిజాల మల్లేష్ మాదిగ, ముదిగొండ మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కుక్కముడి శ్రీనయ్య మాదిగ, సంయుక్త కార్యదర్శులుగా కుక్కముడి దేవదానం మాదిగ, గడుసు చిన మహేష్ మాదిగ, కార్య దర్శులుగా నల్ల సైదులు మాదిగ, గండు వెంకటేష్ మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నల్ల వెంకటయ్య మాదిగ, మాతంగి కాషయ్య మాదిగ, సలికినేని జీవ, సందగళ్ల వీరయ్య మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్జిగల్ల మురళీకృష్ణ మాదిగ, దేవరకొండ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి సలికినేని రామకృష్ణ మాదిగ, కుక్కముడి అంజయ్య, పేర్ల శ్రీకాంత్, మంద చంద్రయ్య మాదిగ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో అక్టోబర్ 9న జరిగే 'బహుజన రాజ్యాధికార సమర భేరి'ని విజయవంతం చేద్దాం: - బి ఎస్ పి నాయకుల పిలుపు

**దేవరకొండ, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్‌లో అక్టోబర్ 9, 2026న మాన్యవర్ కాన్షీరాం వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సమర భేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో బి ఎస్ పి నియోజకవర్గ అధ్యక్షుడు కామేపల్లి సైదులు అధ్యక్షతన ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఎస్ పి నల్లగొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి నల్ల ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రవి శంకర్ హాజరై పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ.. బహుజనుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా హైదరాబాద్‌లో ఈ భారీ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుజన సమాజ మేల్కొలుపునకు, హక్కుల సాధనకు ఈ సభ దిక్సూచిగా మారబోతుందని పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయడం కోసం దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలంలో విస్తృతంగా ప్రచారం




నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 9న హైదరాబాద్‌లో జరిగే ఈ సమర భేరి సభకు దేవరకొండ నియోజకవర్గం నుండి బహుజన ప్రజలు, పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు దున్న బాలకృష్ణ, వెంకన్నతో పాటు భారీ సంఖ్యలో బి ఎస్ పి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిండి మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా ముడి శ్రీను మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

**డిండి, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి) :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశాల ప్రకారం, నల్గొండ జిల్లా డిండి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ,సెప్టెంబర్ 27, 2026. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు పోతెం సహాయేవుడు ఈ కొత్త కమిటీ నియామకానికి తన అధికారిక ఆమోదాన్ని ప్రకటించారు.




**నూతన మండల కార్యవర్గ వివరాలు:**

మండల అధ్యక్షుడు: ముడి శ్రీను మాదిగ ఉపాధ్యక్షుడు: జుట్టు సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి: కామేపల్లి రాముకృష్ణ మాదిగ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు కార్యదర్శులు మాట్లాడుతూ.. మాదిగల హక్కుల పోరాటంలో డిండి మండలం నుండి అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తామని తీర్మానించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగల ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. డిండి మండల నూతన కమిటీ నియామకంపై ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికైన నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.





# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలి:నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

**నిడమనూరు, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలో సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం, నిడమనూరు మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ లుఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గుంటిపల్లి –సోమవారిగూడెం పిఎం జిఎస్ వై బీటీ రోడ్డు ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం గుంటిపల్లి గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘ భవనం ప్రారంభోత్సవం. అనంతరం జంగాలవారి గూడెం అంగన్వాడీ భవనం , అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి విచ్చేయనున్నారు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు , సర్పంచ్ లు,మాజీ యం.పి.పి ,మాజీ జెడ్పిటిసి ,మాజీ ఎంపిటిసిలు ,డిసిసి నాయకులు ,మాజీ సర్పంచ్ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మార్కెట్ డైరెక్టర్లు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,ఐ ఎన్ టి యు సి నాయకులు ,ముఖ్య నాయకులు ,మహిళా కాంగ్రెస్ , కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# శారాజీపేట వాసి సృజన గౌడ్ కి 'విద్యా సేవా రత్న' అవార్డు - ఏకశిల పాఠశాల ప్రిన్సిపాల్ అభినందనలు

**ఆలేరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

విద్యా రంగంలో విశేష సేవలు అందించినందుకు గాను శారాజీపేట గ్రామానికి చెందిన ఏకశిల పాఠశాల ఉపాధ్యాయురాలు దూడల సృజన గౌడ్ కి యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా (ట్రూహీూ) ఆధ్వర్యంలో విద్యా సేవా రత్న అవార్డు - 2026 లభించింది. భువనగిరిలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆమెను ఘనంగా సత్కరించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏకశిల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చీర్ర ఇందిరా ఉపేందర్ రెడ్డి గారు సృజన గౌడ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సృజన గౌడ్ అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమని, ఈ అవార్డు రావడం పాఠశాలకు మరియు వారి గ్రామానికి ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, కోశాధికారి వంగూరి పాండు తదితర ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన రామన్నపేట బిజెపి నాయకులు

**రామన్నపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**



ఈరోజు హైదరాబాదులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో కలిసి రామన్నపేటలో గతంలో ఆపినటువంటి నారాయణాద్రి ఫలక్నామ పల్నాడు రైళ్లని తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగింది ఈ విషయ పై స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఆపే విధంగా చర్య తీసుకుంటానని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , సికింద్రాబాద్ ఇంచార్జ్ వీరెల్లి చంద్రశేఖర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ,స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**రామన్నపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా, మాజీ డిసిఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి నాగభూషణం, పున్న వెంకటేశం, వనం చంద్రశేఖర్, మండల చేనేత సహకారసంఘాల అధ్యక్షుడు పెండం వేణు, వరం సుధాకర్, వనం కిష్టయ్య, జిల్లా దత్తాత్రి, దొంత నాగరాజు, సూర్య పెల్లి చంద్రమోహన్, గంజి అశోక్, వనం విటల్, రచ్చ దయాకర్, గంజి చంద్రయ్య, పాండు, భవనాఋషి, బోడ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






## ఉత్తమ రైతుపురస్కారంతో ముత్యం చిన్న యాదయ్యకు సత్కారం

**గుండాల, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**

యాదాద్రి భువనగిరి , గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అమ్మయాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ రైతు పురస్కారం 2026 ను ముత్యం చిన్న యాదయ్యకు అందజేశారు. వ్యవసాయాన్ని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా కష్టపడుతూ 80 సంవత్సరాల వయసు మీద పడిన అలుపెరుగకుండా వ్యవసాయ పనులు కొనసాగిస్తున్న ఆయన సేవలను గుర్తించి, పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ పెండెం సత్యనారాయణ, ప్రముఖ రచయిత జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ తెలిపారు. రైతుగా విధులు నిర్వహిస్తూ, గ్రామ సర్పంచిగా, గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కూడా ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. నిర్వాహకులు ఉత్తమ రైతు పురస్కారంతో ముత్యం చిన్న యాదయ్యను ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ, కవి రచయిత మిట్టపల్లి సురేందర్, అమ్మయాది ఫౌండేషన్ చైర్మన్ పెండెం సత్యనారాయణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య లు ఘనంగా శాలువా, పూలమాల, మెమొంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాలి..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నీతి, నిజాయితీగా ముక్కు సూటిగా వ్యవహరిస్తూ న్యాయం, ధర్మం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. వారి ఆదర్శాలు భావితరాలకు అందించాల్సి ఉందన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో పాల కేంద్రం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..1942 లో మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని,స్వాతంత్ర్యానంతరం ఎమ్మెల్యేగా ప్రజాసమస్యలపై అనేక పోరాటాలు చేశారని, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారని తెలిపారు. నిక్కచ్చిగా, నీతి,నిజాయితీలతో ముక్కు సూటిగా వ్యవహరించిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ న్యాయాన్ని, ధర్మాన్ని పాటించాలని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన సేవలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలుస్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యం, తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. భువనగిరి నుంచి శాసనసభ్యుడిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు.ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ మామిడి కార్తీక్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబోతుల సత్యనారాయణ,బిసి జాతీయ నాయకుడు మిర్యాల యాదగిరి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూకుడు సత్యనారాయణ, పున్నా కైలాస్ నేత,ఎంబీసీ జాతీయ నాయకులు కొండూరు సత్యనారాయణ, ఎన్సిపి నాయకులు రషీద్,అధికారులు, బిసి సంగం నాయకులు పాల్గొన్నారు.








# పేదలకు కొండంత అండగా సీఎంఆర్ఎఫ్:

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### - అర్హులందరికీ ప్రభుత్వ సాయం

### - నియోజకవర్గంలో రూ.21.62 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ- 8 మండలాల్లోని 5,319 మంది లబ్ధిదారులకు ఆర్థిక భరోసా






**హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన మొత్తం 5,319 మంది బాధితులకు దాదాపు రూ.21.62 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. అనారోగ్యం బారినపడి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేయించి బాధితులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు 5,319 కుటుంబాలకు ఏకంగా రూ.21.62 కోట్ల మేర ఆర్థిక సాయం అందడం నియోజకవర్గ చరిత్రలోనే ప్రత్యేకమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లభించిన ఈ నిధులు ఎన్నో కుటుంబాలను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించాయని చెప్పారు.



**ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**

ప్రజారోగ్య పరిరక్షణతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమ కష్టకాలంలో ఇంతటి భారీ మొత్తంలో ఆర్థిక సాయం అందించి ఆదుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్థానిక నాయకులు మంత్రి ఉత్తమ్ ను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కె. నరసింహ,రాష్ట్ర పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ హరి సింగ్, ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, ఎఎంసి రాధికా అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ గ్రంధాలయం చైర్మన్ బచ్చు రామారావు, తహసీల్దార్ కవిత, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.